కరీంనగర్‌రూరల్: జూబ్లీనగర్ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

చొప్పదండి: పట్టణంలో తడిసిన ధాన్యం బస్తాలు

గన్నేరువరం: మండల కేంద్రంలో..

అకాల వర్షం.. ఆగమాగం

- ఈదురుగాలులతో జిల్లా వ్యాప్తంగా వాన
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- నేలరాలిన మామిడికాయలు.. కరెంట్ స్తంభాలు
- విద్యుత్ సరఫరాలో అంతరాయం

మానకొండూర్‌రూరల్: ఈదులగట్టెపల్లిలో రోడ్డుపై పడిన చెట్టు, తెగిన కరెంట్ తీగలను పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు

చిగురుమామిడి: సీతారాంపూర్‌లో నేలకొరిగిన విరిగిన విద్యుత్ స్తంభం

చొప్పదండి/గంగాధర/ తిమ్మాపూర్/చిగురుమామిడి/ సైదాపూర్/ మానకొండూర్ రూరల్/గన్నేరువరం, కరీంనగర్ రూరల్, మే 7: చొప్పదండి, రామడుగు, గంగాధర, తిమ్మాపూర్, చిగురుమామిడి, సైదాపూర్, గన్నేరువరం, కరీంనగర్ రూరల్ మండలాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. పలు గ్రామాల్లో కోతకు వచ్చిన వరి నేలకొరిగింది. మామిడి కాయలు నేలరాలాయి. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తడిసినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. సైదాపూర్ మండలం సర్వాయిపేటలో వేముల నర్సయ్య, కొమురయ్య ఇండ్లపై కప్పిన రేకులు ఎగిరిపోయాయి. చిగురుమామిడి మండలం రేకొండలో చందవేని పద్మ, అల్లెపు రాములు ఇండ్లు కూలాయి. చిగురుమామిడి-రేకొండ గ్రామాల రహదారిపై చెట్టు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సీతారాంపూర్‌లో ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. మానకొండూర్ మండల కేంద్రంతో పాటు ముంజంపల్లి, చెంజర్ల, శ్రీనివాస్‌నగర్, రాఘవాపూర్, అన్నారం, ఈదులగట్టెపల్లి, తదితర గ్రామాల్లో ధాన్యం తడిసింది. ఈదులగట్టెపల్లిలో చెట్లు విరిగిపడడంతో రెండు విద్యుత్ లైన్లు తెగిపోయినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టారు. కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటుక బట్టీల్లో ఇటుకలు తడిసి నష్టం జరిగినట్లు యజమానులు తెలిపారు.

కరీంనగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా

- హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేందుకు రేవంత్‌రెడ్డి కుట్ర
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే గంగుల, తదితరులు

కార్పొరేషన్, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే కరీంనగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ హామీ ఇచ్చారు. ఇప్పటికే తాను మంజూరు చేయించిన స్మార్ట్‌సిటీ నిధులు వెయ్యి కోట్లల్లో ఇప్పటి వరకు రూ.700 కోట్లు మాత్రమే వ్యయం చేశారని, ఇంకా అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. నగరంలోని 56 డివిజన్‌లో గల భాగ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఆయన డివిజన్ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి మనసంతా హైదరాబాద్ చుట్టే ఉంటుందని దుయ్యబట్టారు. హైదరాబాద్ చుట్టు రింగ్ రోడ్డును తీసుకువచ్చి కేంద్ర పాలిత ప్రాంతం చేసే అవకాశం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ నుంచి హైదరాబాద్‌ను వేరు చేసేందుకు కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలంటే తప్పనిసరిగా పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్‌కు అర్హత లేకున్నా స్మార్ట్‌సిటీ తీసుకువచ్చి వెయ్యి కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి గురించి బండి సంజయ్ ఏ రోజు పట్టించుకోలేదన్నారు. నా శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసమే పని చేస్తానన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మధ్య మానేరు ఎండిపోతున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. అనాలోచితంగా ఆలోచన చేసే కాంగ్రెస్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మతం పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తున్నదని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో కరీంనగర్ ఏవిధంగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో తాము పదేళ్లపాటు వినోద్‌కుమార్‌తో కలిసి పని చేశామన్నారు. కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ అర్హత లేకున్నా సాధించిన ఘనత వినోద్‌కుమార్‌దేనని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు, సాగునీరు అందడం లేదన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్న వినోద్‌కుమార్ కొట్లాడి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువస్తారని పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి కొనసాగాలంటే వినోద్‌కుమార్‌ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు ఎల్ రమణ, భానుప్రసాద్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్‌రావు, నాయకులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన డివిజన్ ప్రజలు

గులాబీ హోరు.. ప్రచారం జోరు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల ప్రచారం

కరీంనగర్‌రూరల్: మొగ్దుంపూర్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

సైదాపూర్/వీణవంక/మానకొండూర్/ శంకరపట్నం/చిగురుమామిడి/గంగాధర/ కరీంనగర్ రూరల్/ చొప్పదండి/ మానకొండూర్ రూరల్,, మే 7: జిల్లా వ్యాప్తంగా మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా, కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి, దుర్శేడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బల్మూరి భాగ్యలక్ష్మి, వైజయంతి, దుర్శేడ్ సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, శ్రీరామోజు తిరుపతి, రాజకమల్, నాయకులు గాజుల అంజయ్య, కుమార్, ఇరుకుల్లలో బుర్ర రమేశ్‌గౌడ్, సర్వర్‌పాషా, చేగుర్తిలో చామనపల్లి రాజయ్య, అంజయ్య, లక్ష్మీనారాయణ, కొమురయ్య, మోహన్, మొగ్దుంపూర్‌లో మాజీ సర్పంచ్ జక్కం నర్సయ్య, దామెరపల్లి అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తిరుపతియాదవ్, దాడి లచ్చయ్య, దాడి లక్ష్మణ్, తాండ్ర రమేశ్, అశోక్, రంగారావు, రమణ, గోపాల్‌పూర్‌లో నారాయణ, మల్లారెడ్డి, ముస్కు మల్లారెడ్డి, గోనె నర్సయ్య, శ్రీకాంత్, రమేశ్, చెర్లభూత్కూర్‌లో దబ్బెట రమణారెడ్డి, కూర శ్యాంసుందర్‌రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, అనంతరెడ్డి, పంది తిరుపతి, ఎలబోతారంలో బుచ్చల కొమురయ్య, చల్ల లింగారెడ్డి, చల్ల లక్ష్మారెడ్డి, సుదర్శన్ రెడ్డి, దుబ్బపల్లిలో రమేశ్, పబ్బతి రంగారెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు. సైదాపూర్ మండలంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. వీణవంక మండలంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, నాయకుడు పరిపాటి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మానకొండూర్‌లో గంజి శ్రీనివాస్, ఉండింటి ప్రశాంత్, బత్తుల మహేశ్, వేల్పుల సాయికళ్యాణ్, ఉండింటి అనిల్, నందగిరి నరేశ్, ఆవుల కుమార్, ఉండింటి రవి, కోకిల సునీల్ పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గంగాధర మండలంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంలో ఎంపీపీ కొత్త వినీత-శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి కృష్ణయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆకవరం భవాని, మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, జక్కుల రవి, నాయకులు బిల్లా వెంకట్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, బోయిని రమేశ్, కొమ్ము కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు, దుడ్డెల లక్ష్మీనారాయణ, అల్లెపు సంపత్, ముక్కెర పద్మ, నల్ల రాజేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఉమామహేశ్వర్, కల్వల సంతు, భాగ్య తదితరులు పాల్గొన్నారు. రామడుగు మండలం వెలిచాలలో మాజీ సర్పంచ్ వీర్ల సరోజన ప్రచారం చేశారు. ఆమె వెంట గ్రామస్తులు, నాయకులు ఉన్నారు. హుజూరాబాద్ పట్టణంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్లు కొత్తూరు మహేశ్, నలుమాచు జ్యోతి-రామకృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు కొత్త గంగారెడ్డి, గన్ను శ్రీనివాస్ రెడ్డి, గుడిపాటి వెంకటరమణారెడ్డి, డాక్టర్ అమిత్, అశ్విన్, బత్తిని సంపత్, జహీర్ తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో విద్యుత్ శాఖకు నష్టం

ముకరంపుర, మే 7: జిల్లాలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులు వీయడంతో విద్యుత్ శాఖకు నష్టం జరిగింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోగా, తీగలు తెగిపడ్డాయి. చొప్పదండి మండలం చిట్యాలపల్లిలో ఒకటి, జమ్మికుంట మండలంలో మూడు 11కేవీ స్తంభాలు దెబ్బతిన్నాయి. తనుగులలో ఐదు స్తంభాలు విరిగినట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. నగరంలో బలమైన ఈదురు గాలులకు ఫ్లెక్సీలు చిరిగిపోయి విద్యుత్ తీగలపై పడడంతో పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సమస్య తలెత్తితే వినియోగదారులు కంట్రోల్ రూమ్ నంబర్ 9440811444కు సమాచారం ఇవ్వాలని ఎస్ఈ వీ గంగాధర్ తెలిపారు. ఏఈ, సబ్ ఇంజినీర్ కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్, మే 7: పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని చెల్పూర్, సిర్సపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ సింగిల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, కరుణాకర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 5కే రన్

కొత్తపల్లి, మే 7: జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 5కే రన్ నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి ఎన్ రామాచారి జెండా ఊపి రన్‌ను ప్రారంభించగా, కలెక్టరేట్ నుంచి కమాన్ మీదుగా కోతిరాంపూర్ నుంచి తిరిగి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ రన్‌లో మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బధిరులు, అంధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

కలెక్టరేట్, మే 7: జిల్లాలోని బధిరులు, అంధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సంక్షేమాధికారి సరస్వతి తెలిపారు. ఓటు హక్కు వినియోగంపై సంబంధితాధికారులతో కలిసి బధిరులు, అంధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి సరస్వతి మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. బ్యాలెట్ యూనిట్‌పై అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లిపితో కూడిన బ్యాలెట్ పేపర్ అతికిస్తున్నట్లు పేర్కొన్నారు. బధిరులు, అంధులు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, వీహెచ్‌పీఎస్, ఆలిండియా దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరంలో భారీ వర్షం

కార్పొరేషన్, మే 7: కరీంనగర్‌లో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందారు. పలు ప్రాంతాల్లో ప్రకటనల బోర్డులకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కొట్టుకపోయి విద్యుత్ వైర్లపై పడడంతో చాలా ప్రాంతాల్లో గంటకుపైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడగా మున్సిపల్ అధికారులు సిబ్బందితో తొలగింపజేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఏనుగుల అశోక్ S/o. యాదగిరి R/o. గ్రామం॥ కేశవపట్నం, మం॥ శంకరపట్నం , జిల్లా కరీంనగర్ గారు ల్యాండ్ మార్టిగేజ్ లోను నిమిత్తము కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం, కరీంనగర్ టు వరంగల్ వెళ్లు R&B రోడ్‌లో కేశవపట్నం గ్రామంలో సర్వేనెం. 313, విస్తీర్ణం 228 చ.గ.లను PIRAMAL CAPITAL & HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ ఏనుగుల అశోక్ గారు ఇట్టి ప్లాటును బాగోతపు అంజవ్వ W/o. చేరాలు R/o. కరీంపేట గ్రామం శంకరపట్నం మం॥ కరీంనగర్ జిల్లా గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 135/2015 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంట్ యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్టర్ సేల్ డీడ్ నెం.2691/2010, 2218/1998, 137/1997 గలవి పోయినవని ఏనుగుల అశోక్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై గాని లేదా తనఖా పెడుతున్న ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో PIRAMAL CAPITAL & HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సాన చంద్రమోహన్
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

పొల్యూషన్‌తోనే అస్తమా

విద్యానగర్, మే 7: పొల్యూషన్‌తోనే అస్తమా వ్యాధులు తలెత్తుతున్నాయని కరీంనగర్ పల్మనాలజీ వైద్యులు తెలిపారు. వరల్డ్ అస్తమా డేను పురస్కరించుకొని మెడికవర్ దవాఖాన, కరీంనగర్ చెస్ట్ ఫిజిషియన్స్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో హెల్త్ టాక్, ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పల్మనాలజిస్టులు డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ రాము, కార్డియాలజిస్టులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రామనాథం, క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వెంకటేశ్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ కార్తీక్, డాక్టర్ దిలీప్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ ప్రతిష్ట, డాక్టర్ రవిమల్లారెడ్డి, మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దానం చేసిన స్థలంలోనే అంత్యక్రియలు

శంకరపట్నం, మే 7: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెద్దిరెడ్డి వెంకటనర్సయ్య (94) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, ఆయన ఊరికి స్మశాన వాటిక ఉండాలనే సదాశయంతో నాలుగేళ్ల క్రితం తన ముప్పై గుంటల స్థలాన్ని వైకుంఠధామం నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. వెంకటనర్సయ్య అంత్యక్రియలు మంగళవారం అదే వైకుంఠధామంలో నిర్వహించగా, కడసారి వీడ్కోలు పలికేందుకు బంధువులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి

కొత్తపల్లి, మే 7: బీజేపీ, కాంగ్రెస్ గెలిస్తే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మారుస్తారని, ఈ రెండు పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని రేకుర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందెల్లి ప్రకాశ్ ప్రజలను కోరారు. రేకుర్తిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

తిమ్మాపూర్, మే 7: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని డీపీవో రవీందర్ అధికారులకు సూచించారు. ఎల్ఎండీ కాలనీలోని మిషన్ భగీరథ కార్యాలయంలో తిమ్మాపూర్, చిగురుమామిడి, గన్నేరువరం, మానకొండూర్ మండలాల పంచాయతీ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించారు. డీపీవో రాంబాబు, ఎంపీడీవోలు విజయ్‌కుమార్, నర్సయ్య, శంకర్, మొయినొద్దీన్, మిషన్ భగీరథ ఇంజినీర్ రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే మా ప్రయాణం


మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

తెలంగాణచౌక్, మే 6: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు మాత్రమే అణగారిన, పేద వర్గాల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉన్నదని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ కొనియాడారు. ఆయనకు తప్ప మరే నాయకుడికి తెలంగాణ కోసం తపించే సోయిలేదని మండిపడ్డారు. దళితబంధు పథకాన్ని తెచ్చిన కేసీఆర్‌తోనే దళితవర్గాల బతుకుల్లో వెలుగు నిండుతుందని, తెలంగాణ సుభిక్షంగా ఉంటుందనే నమ్మకంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు టీఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్‌తోనే మాదిగ ఉపకులాల ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ దళితుల అభివృద్ధికి పెద్దపీట వేశారని ప్రశంసించారు. పేద ఉద్యమకారులను గుర్తించి ఆదరించిన సంస్కృతి కేసీఆర్‌ది అయితే డబ్బులకు టికెట్లు అమ్ముకున్న సంస్కృతి కాంగ్రెస్‌దని ఆరోపించారు.

వినోద్‌కుమార్ గెలుపు కోసం పూజలు

విద్యానగర్, మే 7: నగరంలోని 19వ డివిజన్‌లో గల శ్రీ సుదర్శన చక్ర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో కార్పొరేటర్ ఎదుల రాజశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలవాలని మంగళవారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ అస్తపురం తిరుపతి, దుర్గాప్రసాద్, జవార్‌పేట ఎల్లయ్య, అంబేద్కర్ కాలనీ ప్రెసిడెంట్ గుడూరి ఆంజనేయులు, డివిజన్ ఉపాధ్యక్షులు గడ్డం దామోదర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, ఉమ్మడి గురుమూర్తి, జీకే యూత్ అధ్యక్షుడు పెండోట రమణాచారి, ఉపాధ్యక్షుడు రాము, మహిళా అధ్యక్షురాలు సబిత, ఉపాధ్యక్షురాలు గొట్టె ముక్కు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టరేట్, మే 7: లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ వెనుక గల ఈవీఎంల గోదాంను మంగళవారం ఆమె సందర్శించారు. మొదటి విడుత తనిఖీల్లో తిరస్కరించిన బ్యాలెట్ యూనిట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, వాటిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయానికి పంపిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఈవీఎంఎస్ నోడల్ అధికారి కిరణ్‌ప్రకాశ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆయా పార్టీల ప్రతినిధులు మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, కళ్యాడపు ఆగయ్య, బర్కత్ అలీ, నాంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టరేట్, మే 7: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని, వందశాతం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఆమె పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై సంబంధితాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, బుధవారం వరకే గడువు ఉన్నందున ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కరీంనగర్‌లోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

వీణవంక, మే 7: వల్భాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు పోచాలు (45) ఈనెల ఒకటిన గడ్డి మందు తాగగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. పోచాలు యాసంగిలో మక్క, వరి సాగు చేయగా, చేతికొచ్చే సమయంలో నీళ్లు లేక ఎండి పోయాయి. పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో మనస్తాపం చెంది ఈ నెల ఒకటిన గడ్డి మందు తాగాడు. కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. పోచాలు భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టరేట్, మే 7: పోలింగ్ నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా సూచించారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో మంగళవారం మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన

తిమ్మాపూర్, మే 7: మండలంలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి అరుణ్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రేఖ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నగదు స్వాధీనం

రాంనగర్/హుజూరాబాద్‌టౌన్, మే 7: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు సోమవారం అర్ధరాత్రి వరకు వాహన తనిఖీలు నిర్వహించారు. నగరంలోని గీతాభవన్ చౌరస్తా వద్ద కొత్తపల్లి (హవేలీ)కి చెందిన మామిడాల సతీశ్ సరైన ఆధారాలు లేకుండా రూ. 2,57,870 తీసుకెళ్తుండగా, పట్టుకున్నారు. అలాగే, హుజూరాబాద్ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద ఓ వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.1.10 లక్షలు తీసుకెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు హుజూరాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు.

టీడీపీ కార్యకర్తల సమావేశం

హుజూరాబాద్‌టౌన్, మే 7: పట్టణంలో హుజూరాబాద్ నియోజకవర్గ టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అయిత హరీశ్, రామగిరి అంకుష్, ప్రతాప రాజు ఎస్‌కే ఫయాస్, ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శిశువు దత్తత

కలెక్టరేట్, మే 7: కరీంనగర్‌లోని శిశుగృహలో పెరుగుతున్న నాలుగు నెలల శిశువును చెన్నైకి చెందిన దంపతులకు అధికారులు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా సదరు దంపతులకు శిశువును అప్పగించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి, డీసీపీవో శాంత, సీడబ్ల్యూసీ సభ్యుడు కలింగశేఖర్ , శిశుగృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేశ్ , డేటా అనలిస్ట్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం

కొత్తపల్లి, మే 7: మల్కాపూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, కార్యదర్శి ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

గంగాధర, మే 7: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని తేమశాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. బూరుగుపల్లి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, తడిసిన, మొలకెత్తిన ప్రతి గింజనూ కొనుగోలు చేయడంతో పాటు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్ రావు, నాయకులు శంకర్ గౌడ్, గడ్డం స్వామి, దూల బాలాగౌడ్, గంగయ్య, అజయ్, శ్రీధర్, రైతులు ఉన్నారు.

వెయిట్ లాస్ పేరిట తూకంలో కోత

గంగాధర, మే 7: గంగాధర వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు వెయిట్ లాస్ పేరిట తూకం వేసిన ధాన్యంలో కోత విధిస్తున్నారని రైతులు ఆరోపించారు. తరుగు పేరిట బస్తాకు 42 కిలోల 600 గ్రాములు తూకం వేస్తున్నారని తెలిపారు. వెయిట్ లాస్ పేరిట 2 నుంచి 4 బస్తాలు అదనంగా కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని కోరుతున్నారు.

వినోద్‌కుమార్‌ను కలిసిన నాయకులు

వినోద్‌కుమార్‌తో నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులు

కార్పొరేషన్/తెలంగాణచౌక్, మే 7: నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మంగళవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను నాయీబ్రాహ్మణ ఐక్య వేదిక సంఘం నాయకులు కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్‌కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, సంఘం నాయకులు హరిప్రసాద్, విజయ్‌కుమార్, ఎం శ్రీనివాస్, రమేశ్, విద్యాసాగర్, లక్ష్మణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో బిల్ కలెక్టర్ల బదిలీ

కార్పొరేషన్, మే 7: నగరపాలక సంస్థలో పని చేస్తున్న బిల్ కలెక్టర్లను అంతర్గత బదిలీలు చేస్తూ కమిషనర్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలో 18 రెవెన్యూ డివిజన్లు ఉండగా అందరూ బిల్ కలెక్టర్లను మార్చుతూ ఉత్తర్వులు ఇచ్చారు.

కాంగ్రెస్ ఫ్లెక్సీలు కట్టేందుకు వచ్చి..

- స్నానం చేసేందుకు వెళ్లి నీట మునిగి యువకుడు మృతి

తిమ్మాపూర్, మే 7: కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించాలనుకున్న కాంగ్రెస్ సభలో ఫ్లెక్సీలు కట్టేందుకు వచ్చిన ఓ యువకుడు మానేరు వాగులో నీటమునిగి మృతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని బాలానగర్‌కు చెందిన సింగారం రమేశ్ (28) మరో పది మందితో కలిసి కరీంనగర్‌లో కాంగ్రెస్ సభలో ఫ్లెక్సీలు కట్టేందుకు వచ్చారు. పని పూర్తయిన తర్వాత యువకులు స్థానిక మానేరు వాగులో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈత కొడుతుండగా రమేశ్ ప్రమాదవశాత్తు నీటమునిగి మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.